ఎన్నికల్లో బీఆర్ఎస్ హాట్రిక్ తథ్యం

మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి .. జోరుగా ఎన్నికల ప్రచారం.. ఇంటింటికి తిరుగుతూ కారుగుర్తుకు ఓటు వేయాలని వేడుకోలు

మల్కాజిగిరి, అక్టోబర్ 19: రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలిచి హ్యాట్రిక్ కొట్టడం తథ్యమని మల్కాజిగిరి నియోజక వర్గ పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్, బీజేఆర్ నగర్ బస్తీలో ఆయన పాదయాత్ర చేపట్టి.. సమస్యలు తెలుసుకుని.. వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అనంతరం పీవీఎన్ కాలనీ, వసంతపురి కాలనీలో నాయకుల సమావేశంలో పాల్గొన్నారు. వెంకటాపురం డివిజన్‌లో కార్పొరేటర్ సబితాకిశోర్‌తో కలసి సమావేశంలో అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి, మమత దంపతు లు పాల్గొన్నారు. అలాగే.. నేరేడ్‌మెట్ డివిజన్‌లో పార్టీ సర్కిల్ ఉపాధ్యక్షుడు ఉపేందర్ ఇంటింటికి తిరుగుతూ పాదయాత్రచేసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషిచేస్తామని అన్నారు. బస్తీల్లో నివసిస్తున్న పేదవారి జీవితాల్లో మార్పు తీసుకురావడానికి ఆర్థిక, ఆరోగ్య పరమైన సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబితాకిశోర్, మాజీ కార్పొరేటర్ ఆకుల నర్సింగరావు, జేఏసీ వెంకన్న, అనిల్‌కిశోర్, గౌలికర్ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్, బీజేఆర్ నగర్‌లోని బస్తీ వాసులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

వెంకటాపురం డివిజన్‌లో పార్టీ నాయకులతో మాట్లాడుతున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మమత, చిత్రంలో కార్పొరేటర్ సబితాకిశోర్

పీవీఎన్ కాలనీలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న రాజశేఖర్ రెడ్డి

ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్, బీజేఆర్ బస్తీలోని నల్లపోచమ్మ దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

వైభవంగా దేవీ శరన్నవరాత్రులు..

మల్కాజిగిరి, అక్టోబర్ 19 :దేవీ శరన్నవరాత్రులు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం ఈస్ట్ ఆనంద్‌బాగ్, బీజేఆర్ నగర్‌లోని నల్లపోచమ్మ దేవాలయం, ఆనంద్‌బాగ్‌లోని దేవాలయంలో మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి , అతని సతీమణి మమత వెంకటాపురం డివిజన్‌లోని దేవాలయంలో పూజలు నిర్వహించారు. అలా గే.. ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్ మల్కాజిగిరి చౌరస్తాలోని గాంధీ పార్కులోని మండపంలో అమ్మవారికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబితాకిశోర్, మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, ఆకుల నర్సింగరావు, మాజీ కో ఆప్షన్ మెంబర్ జ్యోతిగౌడ్, నాయకులు అనిల్‌కిశోర్, జేఏసీ వెంకన్న, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.


వెంకటాపురం డివిజన్‌లోని దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మమత

మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డికి బీఫామ్ ఇవ్వడంతో మల్కాజిగిరి చౌరస్తాలో పటాకులు కాలుస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వినాయక్‌నగర్‌లో బీఆర్ఎస్ నాయకులు..

బీఆర్ఎస్ నేతల సంబురాలు

సోమాజిగూడలోని ప్రగతి భవన్‌లో మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డికి ముఖ్యమంత్రి కేసీఆర్ బీ ఫామ్ ఇవ్వడంతో గురువారం మల్కాజిగిరి నియోజకవర్గంలో పార్టీ నాయకులు పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచిపెట్టారు. సంబురాల్లో కార్పొరేటర్ సబితాకిశోర్, నాయకులు బద్దం పరశురాంరెడ్డి, అనిల్‌కిశోర్, సంతోష్, సర్కిల్ మహిళా అధ్యక్షురాలు పల్లె విజయకుమారి, ఖలీల్, సూరి, గుప్త, శ్రీనివాస్ గౌడ్, ప్రకాశ్, ప్రేమ్, శరణ్, గిరి, మల్లేశ్, జార్జి, రాజు, దాసు, పరమేశ్, ప్రమోద్, శ్రీనివాస్, సంజయ్, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

– మల్కాజిగిరి/అల్వాల్, అక్టోబర్ 19

అల్వాల్ సర్కిల్ వెంకటాపురం చౌరస్తాలో పటాకులు కాల్చి సంబురాలు జరుపుకుంటున్న నాయకులు


ఐజీ చౌరస్తాలో సంబురాలు జరుపుకుంటున్న నాయకులు

గాయత్రీదేవిగా శారదాంబ అమ్మవారు

నేరేడ్‌మెట్ డివిజన్ సైనిక్‌పురి శృంగేరి శంకరమఠం విజయ గణపతి దేవాలయంలో గురువారం శారదాంబ అమ్మవారు గాయత్రిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశామని ఆలయ ధర్మాధికారి పుండరీనాథ్ తెలిపారు.

– నేరేడ్‌మెట్, అక్టోబర్ 19

గెలిచి.. సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇస్తా..

మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి అభ్యర్థిగా బీ-ఫామ్ తీసుకున్న సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డిని సన్మానిస్తున్న కార్పొరేటర్ మేకల సునీతా రాము యాదవ్, మేకల రాము యాదవ్

నేరేడ్‌మెట్, అక్టోబర్ 19: నియోజకవర్గాన్ని మాడల్ మల్కాజిగిరిగా తీర్చిదిద్దుతానని మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేతులమీదుగా బీ- ఫామ్ తీసుకున్న సందర్భంగా గురువారం గౌతంనగర్ డివిజన్, సాయిన గర్ చౌరస్తాలో బీఆర్ఎస్ కార్పొరేటర్ మేకల సునీతారాము యాదవ్ ఆధ్వర్యంలో మర్రి రాజశేఖర్ రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్‌తో కలిసి ఆయన గడప గడపకు తిరుగుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గడిచన తొమ్మిదిన్నరేండ్లలో చేసిన అభివృద్ధిని, అమలుచేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ.. కారు గుర్తుకు ఓటు వే యాలని కోరారు. ప్రజల ఆశీస్సులతో అత్యధిక మెజార్టీతో గెలిచి, తనపై నమ్మకంతో సీటు కేటాయించిన సీఎం కేసీఆర్‌గారికి కానుకగా ఇస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, ఉద్యమ నాయకులు, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

మల్కాజిగిరి, అక్టోబర్ 19: మర్రి రాజశేఖర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చింది. గురువారం మచ్చ బొల్లారం డివిజన్ ,గోపాల్‌నగర్ దగ్గర ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు చేపట్టిన ఉచిత వైద్య శిబిరంలో రోగులను పరీక్షించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా అరుంధతి దవాఖాన ద్వారా ఉచితంగా వైద్య సేవలు అందజేస్తున్నామని మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.